# సీతాపతి

## పురాణం సుబ్రహ్మణ్యశర్మ

రైలు ఆగీ ఆగటం, పుట్టింటి ఊసి హంతో తణుకు ప్లాట్‌ఫాం మీదికి బంతిలా గెంతింది సీత. 'అది డన్‌ప్ వరుపుకాదు, రైల్వే ప్లాట్‌ఫాం' అని హెచ్చరించాడు జానకిరామారావు, స్టీలు కర చెంబు చేత్తో పట్టుకుని సంతోషంగా రంగుల బొంగరంలా తిరుగుతున్న పెళ్ళాన్ని.

"విహరించటానికిది సరోవరమనుకుంటున్నావేమో" అని సన్నాయి నొక్కులు నొక్కాడతను. బానిసలా అణగిమణిగి పడుండవలసిన ఆడది రాణీలా ఠీవిగా వుంటే కొద్దిసుంది మగాళ్ళు మాత్రమే సర్దుకుపోగలరు. సహించి పూరుకోగలరు. ముందుకెళ్తే ముందుకీ, వెనక్కివెళ్తే ఎనక్కి వచ్చిపడుతున్న జడను విసిరికొట్టి సామాను దింపిస్తున్న మొగుడికేసి అదోలా చూసింది. గొప్పింటిస్త్రీని ప్రాణాలకు తెగించి అనుసరించి వెళ్ళే బానిస ప్రియుడిలాగున్నాడు. కాని అత్తారింటికి పెళ్ళాన్ని వెంటబెట్టుకుని వెళ్లే హైక్లాసు పురుషుడిలా ఎక్కడాలేడు జానకిరామారావు.

"పుట్టింటిగాలి సోకగానే యిది మారిపోయిందే." అని విస్తుపోయి 'ఇది నాతో కాపురం చేసే సీతేనా కొత్తసీతా' అని క్షణకాలం తటపటాయించాడు జానకి. అందులో తమాషావుంది. పెళ్ళాం సొగసులు పరిచయ మాత్రంతో పసికట్టడం సాధ్యం కాదు. ఒకప్పుడు చేసుకున్న మొగుడికే సుకున్న పెళ్ళాం వయ్యారం కంటగింపుగా వుంటుంది. 'దీని పొగరంతా దీని జడలో వుంది' అనుకున్నాడు గొప్ప డిస్కవరీ చేసినట్లు పెళ్ళాన్ని పరీక్షగా చూస్తూ.

రైలాగినందుకు ప్లాట్‌ఫాం సందడిగా వుంది. అంతా చీకటే—స్టేషనూ ప్లాట్‌ఫాం కూడా చిన్నవే. కాని వచ్చి ఆగింది హౌరా ఎక్స్‌ప్రెస్ కావటం వలన గొప్పింటి చుట్టం వచ్చినపుడు ఎంత హడావిడిగావుంటాలో అంత హడావిడి చూపుతుంది తణుకు రైల్వే స్టేషన్. ఆస్టేషన్ని చూడగానే మనసు తను కుందిసీత. అలా అనుకోలేకపోయాడు జరామరారావు జానకిరామారావు. స్టేషనుకెదురుగా తెల్లని జాముననిలబడ్డ గుర్రాలు జట్కాలు వరుసపెట్టి, పాక హోటళ్లో వేలాడేసిన మాసిపోయిన కురుక్షేత్రం ఫొటోలో పాండవకౌరవుల గజతురగ పదాతి దళాలు ఎదురెదురుగా నిలబడినట్లున్నాయనిపించింది సీతకు. అవి తమకు దర్జాగా స్వాగతం చెబుతున్నట్లని పించలేదు అతనికి. రిక్షాని చవగ్గా కుదుర్చుకు రాగలిగాననే సంతోషం ఎంతోసేపు నిలవలేదు. మరోమాటు ఆశ్చర్యపెట్టింది సీత రిక్షాలోకి చెంగుమని ఎగిరికూర్చోవి. తను చవగ్గా బేరమాడి కుదుర్చుకొచ్చిన రిక్షాలో జడముందుకు వేసుకుని హోల్డాలుమీద కాలుపెట్టి ఠీవిగా ఈజిప్టుమహారాణిలా కూర్చున్న సీతను చూడగానే తిక్కేసుకొచ్చింది మానవుడికి. ఏమనలేక అవిడను ఆవిడ కంటున్న రంగుల కలలను నెటి చోటుచేసుకుని కూర్చున్న జానకిరామారావు 'దీని సరసం పెద్దమనిషి తరహాగా లేదు' అని విసుక్కున్నాడు లోలోపల ఆరిక్షాలో అప్పుడామె రావణాసురుడెత్తుకపోతున్న సీతలా కాక నరకాసురుడ్ని




వధించటానికి వెళ్తున్న సత్యభామలా కనిపించింది.

బస్సుస్టాండులో ఇడ్లీ తెస్తా అంటె ఆమె నవ్విన నవ్వుకు జానకిరామారావు తెల్లపోయాడు. తెల్లపోయి "సామాన్లన్నీ సరిగా వున్నట్లేనా" అని గొణుక్కున్నాడు. మొగుణ్ని ఏడిపించే ఒకటోరకం నవ్వుని వెంకెతనంగా దాచి "అన్నీ సగ్గా వున్నాయి. మీరే సరిగాలేరు" అనేసింది పెకిపైగా పెదవులు ఒత్తుకుంటూ. 'డామిట్ డోంట్ టాక్ బిహేవర్' అని గట్టిగా వార్నింగ్ యిచ్చుకున్నాడు స్వంతానికి, మరచెంబు, హోల్డాలు, ట్రంకు, సజ్జబుట్ట ఆ వేపు ముఖ్యమైనట్టు లెక్కచూసుకుంటూ.

ఎర్రబస్సు వచ్చి ఆగింది. షెడ్డునుంచి పెద్ద ముత్తయిదువు వచ్చినట్టు. ఆ వెంటనే కండక్టరు చుట్టూ చిన్నపద్మ వ్యూహం. ఆ జనాన్ని అభిమన్యుడిలా ఛేదించుకుని వెళ్ళి టిక్కెట్టు కొనితెచ్చుకుని చిల్లర లెక్కపెట్టుకుంటున్న భర్తనుచూసి 'ఇతను కోసం దేవికో' అనుకుంది బంగారంలా మెరిసిపోతున్న మెడమీది చిరుచెమటను రైలు దుమ్మును చేతిమాల్తో నొత్తుకుంటూ.

జానకిరామారావు న్యూస్ ఆఫ్ యాక్ష వెళ్ళిపోయి సామాన్లు దగ్గరుండి బస్సుమీద వేయిస్తున్నాడు. అతను తొడుక్కున్న పంట్లాము వంటికంటిపెట్టుకు వుంది. స్లాక్ కూడా అంతే. అవేడ్రెస్సైనవి కాని పక్షంలో మనిషిలో బండతనం బయట పడిపోయేది. నల్లఫ్రేము కళ్ళద్దాల వలన మనిషి తీవిగా కనిపిస్తున్నాడు కాని ఆ అద్దాలు తీసేస్తే మనిషిమొహం చాలా వెలితిగా కనిపిస్తుంది. ఇంటికి వెళ్ళాక యీ పట్నవాసం కోతిమార్కు షైట్ డ్రెస్ మానిపించి సల్లెలూ కోళ్ళూవున్న నాలుగురోజులూ కాసమ్యాదగా కళ్ళి లాల్చీ పంచెకట్టించాలి మొగుడుచేత అనుకుంది సీత. ఇక్కడ విలవిలకొట్టుకున్నా దే ఇంటిలో ఎక్కడా కనపడకుండా మాయమైనాడు. సీత ఏం గాబరా పడలేదు. ఎర్రబస్సుకేసి చేయవగా ఇకచూసుకుంటూ సీత ఎదురుచూస్తోంది. తనే అతని పాలిటికి ఒక అర్థంకానిమహాకావ్యం కాని అతనెప్పుడు ఎక్కడ వుంటాడో ఏంచేస్తూంటాడోకూడా ఆమె అవలీలగా చెప్పకలదు. తనే అతన్ని ఆశ్చర్యపర్చాలి కాని అతను తన్ను ఆశ్చర్యపర్చలేడు. అనుకున్నట్టుగానే చేతిలో ఉల్లిపాయలువేసిన ఉల్లిగారెలపొట్లాం పెరరట్టు. ఇడ్లీపొట్లాలు ఫ్లాస్కులో కాఫీతోసహా ప్రత్యక్షమయాడు. మొహం బాగా కిలకిలలాడుతూవుంది. బాగా టిఫిన్ చేయించిన మొగుడు ఎంత కామ్గా కూల్గా వుంటాడో అతనట్లానేవున్నాడు. బస్సులోకి వెళ్ళి సీట్లో బుద్ధిగా కూర్చోకుండా బస్సుముందు సిలీగా పచారు కొట్టక మానవుకి ఆశ్చర్యపర్చలేమ్. అంత బ్యూటిఫుల్గర్ల్ అంత బ్యూటిఫుల్గా అందరి కళ్ళముందూ తిరక్కూడదు 'వెళ్ళి సీట్లో కూర్చోక పోయావా కుముదినీ' అంటూ యిబ్బందిగా మొగం పెట్టాడు.

"సరే" అంటూ విసురుగావెళ్ళి బస్సు ఎక్కి జంటసీట్లో ఒంటరిగా సర్దుకు కూర్చుంది. సీటు పోతుందని భయమూ, మీరు సమాలో పుస్తకమో బ్యాగో పెట్టకుంటావుంటారు. అయినా టికెట్లు తీసుకున్నాక పర్మెంటు బస్సులో చోటెక్కడికిపోతుంది. యిలాటి ప్రశ్నలు అడిగి లాభంలేదు ఆ మానవుడితో అని వూరుకుంది, ప్రయాణాల్లో అతనికి అంగారె కక్కర. ప్రతిచిన్న విషయమూ అతను సీరియస్గా తీసుకుని ముందునుంచీ జాగ్రత పడతాడు. కేర్లెస్ పెళ్ళానికి కర్మకొద్దీ కేర్ఫుల్ మొగుడు అన్నట్లుంది కథ,



"ఏవ్వ చప్పున ఈ టిఫిన్ తినేస్తే మరచెంబు ఖాళీఅవుతుంది. హోటల్కువెళ్ళి నీళ్ళ తెస్తాను." అని తొందరపెడుతున్నాడు జరామరావు! బస్సు ఒకచెంప డుర్రు బుర్రుమంటోంది.

"ఉన్ననీళ్ళుచాలు! మీరు స్థిమితంగా కూర్చోండి" అని చాలా నెమ్మదిగాఅంది. పైన డమాల్ డమాల్ మని కూలివాళ్ళ పెట్టెలు పడేస్తున్న చప్పుడికి జానకిరామారావు కంగారు పడిపోతున్నాడు. సీతకి యింత అపేక్ష అక్కర్లేదు. ఆమె అయిష్టంగానే అంది.

"చల్లగా హాయిగా వుంటుందని క్రింద నిల్చుంటే పుట్టిమునిగిపోయినట్టు బస్సు తప్పిపోతుందేమో అన్నంత కంగారుగా తీసుకొచ్చి యిందులోకుదేశారు! పైగా పరిగెడుతూ యీ టిఫినంతా తిని యీమర చెంబుడు నీళ్ళు తాగాలంటున్నారు, దాని మీదకాఫీ....పైగా మళ్ళీ నీళ్ళెందుకు?"

"దార్లో దాహంవేస్తే-"

కంచిపట్టుచీర చెంగు మొహానికి చాటు చేసుకుని నవ్వింది సీత. జానకిరామారావు టిఫినుపొట్లాలకేసి గడియారంకేసి ఆమె మొహంకేసి మార్చిమార్చి చూస్తున్నాడు పట్టుదలగా. సీత ఫ్లాస్కుమూతలో కాఫీ పోసుకుని చప్పరించడం ప్రారంభించింది కాళ్ళూపుతూ,

'తినరా?' అని మొండిగా అడిగాడు జరామారావు.

"తింటాను మహాప్రభో-ముందు కాఫీ త్రాగనివ్వండి'' అని చిరునవ్వు నవ్వింది. మార్నింగ్ కాఫీతో చిరునవ్వు మార్నింగ్ కాఫీతో యిచ్చిన ముద్దులా ముద్దుగా వుంటుంది. జానకిరామారావుకి బ్లడ్ ప్రెషర్ హెచ్చిపోతోంది. ముందు కాఫీతాగుతుంది తరువాత టిఫిన్ చేస్తుంది. ఈలోగా బస్సు కదిలే....ఉన్న మంచినీళ్ళ యిక్కడ త్రాగేశాక దార్లో దాహమైతే-మీటింగుకి ప్రార్థనకు బదులు జనగణమన పాడేస్తే ఎంత గాబరాపడవలసివస్తుందో అంత గాబరా పడిపోసాగాడు జానకి రామారావు.

అతను సిటీలో టెన్థౌజెండ్ పీపుల్స్కి లెక్చరివ్వగలడుగాని బస్సులో ఒక్క ఆడదానిచేత ఇడ్లీలు తినిపించలేకపోతున్నాడు. ఈ లేడీస్ రబ్బరుబంతుల్లాగుంటారుకాని వీళ్ళు ఇడియట్స్! మంచిగాచెబితే వినరు. మనం చెప్పేది వాళ్ళుబుర్రకెక్కదు. లైఫ్ యీజ్ ఎ గేమ్ ఫర్ దెమ్. అది స్వర్గగు లంటే వాళ్ళు ఒప్పుకోరు. దెప్లే విత్ దెర్ హజ్ బెండ్స్-మొగుడితో ఆటలేవిటి! గూట్లో చిలకట్లు గుంటారు. మొగుడు కట్టిన పంజరంలోంచి మొగుడుచెప్పిన పలుకులు పలుకుతూ మొగుడు చూపించిన లోకాన్నిమాస్తారు కాని పడిల్లులోకి తీసుకొచ్చాక మూడీ అయిపోతారు. సైలెంట్గా నువ్వో డ్రా కేర్లెస్ అంటారు. అంటారు తప్పు. అన్ను. మన్నితల పిన్నులాగో బ్లవుజుబొత్తాములాగో పవుడర్డబ్బా మూత

లాగకూడా చూడరు, బాహ్య ప్రపంచంలో కొచ్చాక మన్ని మర్చిపోతారు. పాత మొగుడు సామెత అది అగ్లీకావచ్చే గాకాని కరక్టే. దెలాస్ట్ దెంపెల్వ్స్ ఇన్ ది వరల్డ్ వీధిలో అల్లరిపెట్టి సైలెంట్‌గా టార్చర్ చేసే ఆడాళ్ళని యింటికి తీసుకొచ్చాక పచ్చడి పచ్చడిగా తన్నాలి. జానకి రామారావుకి తెలివొచ్చేసరికి ఎర్రబస్సు పరవలి లాకుల దగ్గర కొచ్చేసింది. సీత చేతిలో ఇడ్లీలపొట్లాంలేదు. హాఫ్‌కాకీ-అరమంటి పొట్లమ్ కండక్టరు పక్కన కూర్చున్న క్లీనరుకుర్రాడి చేతిలోవుంది. ఉపా వేసిన పెసరట్లు యిప్పుడెవరి పొట్టలో వుందో జానకిరామారావుకి ఇదమిద్ధం తేలలేదు.

తేలకుండానే బస్సు ఆగిపోయింది. ఆగిపోయాక చెడిపోయిందో చెడిపోయాక ఆగిపోయిందో తెలీదు. కాని బస్సు మాత్రం మరికదిలేట్టులేదు. ప్రయాణీకులు తేలు కడుపులోంచి పిల్లలు బయటపడ్డట్టు రోడ్డు మీద కొచ్చిపడ్డారు. సీతకూడా సీట్లోంచి లేచింది చల్లగాలికావాలంటూ. అసలు మానూ యీవిడకు చల్లగాలికావాలి అని విసుక్కున్నాడు జానకిరామారావు! జానకిరామారావుకి సీతపై అనుమానాల్లేవుకాని లోకంలోని థవుజండ్స్ ఆఫ్ హజ్‌బెండ్స్ వల్ల ఆమె లోకంలోని డేంజర్స్‌కి ఎక్స్‌పోజు అవటం అతనికిష్టంలెదు. అరణ్యంలో పులులుంటాయని లేడిపిల్లకేంతెలుసు? పులులుంటాయి, తోడేళ్ళుంటాయి, చిరుతలుంటాయి, చీంబోతులుంటాయి. కనుక మన లేడి వెళ్ళి అరణ్యంలో చిక్కుకుని క్రూరమృగాల వాత పడకూడదు. మనలేడి మన ఆశ్రమంలో లేతచిగుళ్ళు ఆకులు తింట మన చేతిని నాకుతూ వుండాల్సిందే! అందుకని జానకిరామారావు సీతజడపుచ్చుకు గుంజాడు యాజె మేటరాఫ్ రైట్. ఎక్కడికని దాని అర్థం, ఆవిడ వెనక్కుచూసింది. డోంట్‌బి సిల్లీ అన్నట్టు. ఆవిడముక్కుపుడక చటుక్కున మెరిసింది. అది తెల్లరాయి ముక్కుపుడకే-కాని ఎర్రగా కోపంగా మెరిసినట్లనిపించి మానవుడు తగ్గాడు. కాని సీత ఏలోకంలోవుంది? ఆవిడ మనఃప్రపంచపు టావర్తాలోకి తను పెసరట్లు ఉపా ఇడ్లీ పొట్లం చేతపటుకు దూరగలడా? పక్కనే రోజూ పడుకునే మనిషి మనసులో ఏముందో చెప్పలేకపోవటం చాలా చిన్నతనమనిపించింది.. గంటగంటకి దూరమైపోతోంది యీవిడ-యిలా ఎక్కడికి వెళ్ళిపోతుంది? తనుకూడా వెళ్ళడం కుద్దదండగేమో....జడ మరోమారు గుంజితే కర్రే పామైనట్టు బుస్సుమంటుంది. ఆ ఎర్రని ముక్కుపుడకను మరోమారు చూడదల్చుకోలేదు. ఆ కళ్ళను అప్పుడే పుట్టింటిమైకం ఒకటోరకం విస్కీలా ఆవరించినట్లుంది. రామాయణంలో సీతకికూడా ప్రకృతంటే వల్లమాలిన అభిమానం.

సీతలందరికీ నేచరంటే పెద్ద వీక్నెస్ కాబోలు! లేకపోతే ఈవిడకీ చల్లగాలికి పచార్లంటే ఇంత మక్కువేల? ఒకటో అరో చిన్న పెజా పాపాయి పుట్టివుంటే హుళ్ళా హుళా ఆయీ అంటూ యీ ఎడగారు బిడ్డను వళ్ళో వేసుకుని పాల డబ్బాలు వేడ్నీళ్ళూ అంటూ ప్రాణాలు కొరికేసును. కాని అప్పుడు లెగ్ బ్రేకపడి యీ నేచర్ స్టడీ వుండక పోను. అదొకందుకుమంచిదే-బెటర్‌లక్ నెక్స్ట్ టైమ్. జానకి రామారావు కళ్లు తెరచి చూసేసరికి సీత ఒక రెండెడ్ల బండివాడితో నవ్వుతూ మాట్లాడుతోంది. పల్చగా ఎండపడి సీత పట్టుచీర ధగధగామెరిసిపోతోంది. ఇంత ప్రయాణం చేసినా యీవిడింత ఫ్రెష్‌గా ఎలా వుండగలుగుతుందో బోధపడలేదు. ఇన్ని ఇడ్లీలు తిన్నా తను [illegible]పోతున్నాడు. కొందరదవాళ్లు సరిండిగ్సులోంచి శక్తిని పుంజుకుంటారు ఆకుల్లోంచి చెట్లల్లోంచి పిట్టల్లోంచి కరెంట్‌లాగినట్లులాగి నవ్వుతూ నిర్మలంగా కనిపిస్తారు. సీతా ఈజ్ దట్ టైప్....ఆ నవ్వే వాడు ముసిలిపీనుగు. ఫరవాలేదు. దశరథుడు లాగున్నాడు. దశరథుడు సీతని వెంటబెట్టుకొస్తున్నాడు. తప్పు! తప్పు! సీతే దశరథుణ్ణి వెంట బెట్టుకొచ్చింది. రెండెడ్లబండి దశరథుడి రథం దూరంగా బస్సుతో సంబధంలేకుండా ఆగివుంది. సీత చెప్పింది- "మా బండెంకట సుబ్బుడు వీడు"- వాడు "దండాలు బాబయా" అన్నాడు. జానకి రామారావు తలవూయించి వాటీజ్ దిస్ న్యూసెన్స్ అన్నట్లు ఆవిడకేసి చూశాడు.

"మరి బండెక్కండి బాబయ్యా- పసుపుల బండిలా గుంటాది గడ్డిమీదకూకుంటే. నాన్నామా నొట్టుకొత్తను. బస్సుమరిగ కదుల్దు. మినిట్లో మనూరెళ్లిపోతాం." అని వాడు బసు మీద కలియబడ్డాడు.

"సీతా ఏమిటీ న్యూసెన్స్! రెండెడ్ల బండా- ఐ డోంట్ లైకిట్! హూ యీజ్ డిస్ ఫెలో...."

సీత రోడ్డుమీద విరగబడి కంట్రీ గర్లా నవ్వేసింది.

"మన బండేనండి. ఎక్కండెక్కండి బెట్టుసరి చెయ్యక. బస్సు చెడిపోయినప్పుడు కాదు మీ అబ్బడి బెట్టుసరి. ఇంటికెళ్ళాక చేద్దురుగాని." అని పురుషుడి మాట వినిపించుకోకుండా బండిచక్రం ఆకులమీద కాలేసి టార్జాన్‌లాగ బండిలోకి దూకేసింది.

జానకి రామారావు తన కష్టాలిక్కడ్నుంచి ఆరంభమైనాయనుకున్నాడు. సీతా ఈజ్ ఎవెరిడేంజరస్ గర్ల్- రెండెడ్లబండీ ఎక్కడం అతనికి చాతకాదు. బండిచక్రం ఆకులమీద బూటు కాలువేసి తడక పట్టుకోపోయి రెండుసార్లు జారాడు! మూడోసారి ఎడ్లు కదిలి బండి వెనక్కు వచ్చింది. సీత నవ్వుతోంది. ఆ జడ పుచ్చుకు లాగి వీపీమీద రెండు వేస్తే దాని పొగరణుగుతుంది. నాలుగోసారి సీత చేయి అందిచ్చింది. ఆవిడ పాణిగ్రహణంచేసి అతను ఎలాగైతే బండి ఎక్కాడు. ఆ చేత్తోనే ఆవిడ లాగితే గడ్డిలో కూలబడ్డాడు.


"రెండెడ్లబండినిచూసి బెదిరిపోతున్నారు ఏం మగాళ్ళండీ!" అని వెక్కిరించింది. కంట్రీ లైఫ్ బాగుంటుంది. కంట్రీగర్ల్స్ బాగుంటారనిలెక్చర్లిచ్చినవాళ్ళమీదజానకిరామారావుకి కోపమొచ్చింది. ఈ బడెంకట సుబ్బడెక్కడ పోగయ్యాడు నా ప్రాణానికని జానకిరామారావు వాపోయాడు. సెంట్ పర్సెంట్ అర్బన్ జీవితానికి అలవాటు పడిన జానకి రామారావుకి, ది అన్నోన్ సైడ్ ఆఫ్ సీతా ఏమీ తెలీదు. ఇప్పుడావిడ ఎవ్వెరి మినెట్ డేంజరస్‌గా మారతన్ను ఫూల్ని చేస్తోంది. ఆవిడ జడ ఇప్పుడు తన చేతుల్లో లేదు. తన్ను నస్మరంతిగాడ్ని చేసి వాళ్ళిద్దరూ ఆ దశరథుడూ సీతా మాట్లాడుకుంటున్నారు. ఏ. బి. సీ తనకు బోధపడ్డంలేదు. తన స్టేటస్సేమిటి? తన కల్చరేమిటి? తన అంతస్తేమిటి? ఈ పల్లె

టూరి గూస్ యింత బార్బరస్ (అం)టే తనకు తెలీదే. ఢిల్లీలో ఎంత నవనాగరిక అప్టుడేట్ కాంతలా మెసిలింది! సీత కొత్తలో హిందీ మాట్లాడుతూంటే ఆ వచ్చీరాని ముద్దు పలుకులకు ఎంత మురిసిపోయేవాడు తను! అవి. ఆవిడ చిలక పలుకులన్నీ చేవ్ చేస్తే వాటి ముందు కీట్స్, షెల్లీ, బైరన్, కాళిదాసు ఒక్కరూ లెక్కలోకి కనిపించకుండా పోయేవారనుకున్నాడుతను. పుట్టింటికొస్తూనే పురివిప్పుతోంది నెమలి. ముక్కుతో పొడవకుండా తప్పించుకోవాలి జాగ్రత్తనా." అనుకుని కళ్ళు తిరిగేసరికి సీత పక్కనలేదు. తోట్లో కూ(ర్చు)ని పగ్గాలు చేత్తో పట్టుకుని ఎద్దుని 'చొచ్చొ' అంటూ అదలిస్తూ బండి తోల్తోంది. కైకేయి రథం నడిపినప్పుడు, సత్యభామ శ్రీకృష్ణుని రథాన్ని నరకాసురునిపైకి (తో)లినపుడు వృథయులా సంతోషించి (నే)మ తమ స్త్రీలకు కోరుకున్న వరాలి(చ్చి) వారిని మెచ్చేదే వుంటారు. సిటీస్‌లో (లే)డీస్ చిన్న కార్లను డ్రైవింగ్ చేస్తున్నప్పుడు చూసి జానకి రామారావు సంతోషించ(లే)కేమోకాని చిరాకు పడలేదు. కాని తన సీత రెండెడ్ల బండి (తో)లటం మోస్టు అవమానకరంగా తోచి "ఏమిటి సీతా నీ అల్లరి" అని హంబుల్‌గా గొణిగాడు. వాళ్ళ (ఊ)రి పొలిమేరలో కొస్తున్నకొద్దీ ఆజన్మ(పు) పల్లెనైతే నేమి ఆవిడ కనబరుస్తున్న ప(రి)షావల్లనైతేనేమి నోటమాట పెగిలి రాకుండా పోంది.

సీత నవ్వింది! జాస్మిన్‌లా నవ్వినచ్చి పక్కన కూర్చోండని తలెగరేసి చేత్తో సిగ్నల్స్ పంపింది.

"ఎల్లండి బాబయ్యా తొల్లి(కి)" అని బండెంకట సుబ్బడు తనపాలిటి యముడు మేటావ్‌ఫాక్ట్‌గా అన్నాడు. త(ను) వద్దనుకుంటూనే నెమ్మదిగా తొట్టెలోకి జరిగాడు, ఆ కాంత అయస్కాంత శక్తి అటువంటిది! అక్కడ తొట్టెంబురుగ్గా మెత్తగా మెత్తగా వెచ్చగావుంది. చేసుకున్న పెళ్ళాం పొంచి వచ్చేగాలి కితకితలు పెడుతోంది, పుంతలోకొచ్చి నీ వెంట దోబూచులాడుతోంది. ఎక్కడనుంచో వెలగపూవాసన ఘుమఘుమ లాడిపోతోంది. సీత భుజంమీద చేయివేశాడు. దేవసుందరి దగ్గరకు రానిస్తే కలిగే సంతోషంలాటిది తన్నుకొస్తోంది లోపల్నుంచి. చేలు పచ్చగావున్నాయి, చెట్లు పచ్చగావున్నాయి. లోకమంతా పచ్చగా సంతోషంగా "ఛల్ ఛల్ రె నౌజవాన్" అన్నట్లు కనపడింది. ఈ ముసిలాడిని బండికింద తోసేస్తే బాగుండ్ననుకున్నాడు. పైన పిట్టలెగురుతున్నాయి. పిల్లల్లో చేపలు యీదుతూ వుంటాయి - పుంత దాటాక కాలవ వచ్చింది. కాలవలో పడవలు కదుల్తున్నాయి. నీటిమీంచి వచ్చేగాలి ప్రయాణం చేసి వచ్చారా అని సేదదీరుస్తున్నట్లుగావుంది.

ఇలా యీవిడ డబుల్ బుల్లక్ కార్టును డ్రైవింగ్ చేస్తూంటే, లైఫంతా యీ పల్లెటూరి పిల్ల భుజంమీద తలవాల్చి గడిపేయొచ్చు అనిపించింది జానకిరామారావుకి. ఇంతమంచి చల్లనివేళలో అతనిమనస్సులోకి అశుభ ప్రశంస తలెత్తింపింది. సీతకి



పసుపు - కుంకుమ కింద యిచ్చిన ఎకరాలు అమ్మించి ఆసొమ్ము పట్టికెళ్ళి అమెరికాలో చదువు వెలిగిద్దామనుకుంటున్నాడు. హయ్యర్ స్టడీస్‌కి డబ్బుకోసం తడుముకుంటూంటే "ఆ పొలం అమ్మేయండి అంది" ఆ ఇల్లాలు. ఇప్పుడే పొలం అమ్మేస్తే-సీతకిటురావలసిన పనే కుండా పోతుంది. అప్పుడావిడ అప్‌డేట్ గరల్‌లా సొఫిస్టికేటయి సిటీలో వుండిపోతుంది కాని అది ఆవిడ కన్యాయం కాదా? ఆ కట్నదాని డబ్బుకోసం ఆశపెట్టుకుని పండ(ంటి) ప్రయాణం కట్టాడు. తనకోసం ఆవిడ చేత అంత పెద్దత్యాగం - పొలం అమ్మడంకాదు, తనవారితో తనవారికి తెగతెంపులు చేసుకోమనటంసరి? సీతకి తల్లీ తండ్రీ లేరు. పెత్తల్లి పెంచి పెద్దచేసి పెళ్ళిగిళ్ళిచేసి ఒక అయ్యచేతిలోపెట్టింది. ఆ అయ్యతను ఇప్పుడు నా భూమికన్య సీతను గొయ్యి తవ్వుతున్నాడు. తను అమెరికానుంచి వచ్చేలోగా వనలమ్మ "తా"మరి టపాకట్టెయ్య వచ్చు. తను హయ్యర్ స్టడీసయ్యాక సీతను అమెరికా పిలిపించుకుని అక్కడే టూరిస్ట్స్ యట్ వన్ షాట్ అన్నటు "చల్ మోహన రంగా" కాపురం పెట్టెయ్యదల్చుకున్నాడు. ఇవన్నీ జరిగితే, జరిగితే జరిగినప్పటిమాట- బండి ఆగింది. బండెంకటసుబ్బయ్య బండిలోంచి దూకి కాలవగట్టుమీదికెళ్ళాడు. కాలవగట్టున రేవుమీద కొందరు గుంపుగా వున్నారు. ఏదోగోల జరుగుతోంది, మధ్యలో ఎవరో వున్నారు. అంతా కలిసి ఒక పిచ్చివాడిని ఏడిపిస్తున్నట్లున్నారు. సీత "ఎవరది" అని బండెంకట సుబ్బయ్యని అడిగింది.

"మీ బావయ్యగారమ్మా" అని నిర్లిప్తంగా జవాబిచ్చాడు వాడు.

జానకిరామారావు చూస్తుండగానే సీత బండిలోంచిదిగి ఆ గుంపులోకెళ్ళి ఆ పిచ్చివాడి చేయి పుచ్చుకుని లాక్కొచ్చింది.

ఆ గుంపులోని కుర్రాళ్ళు "సీతొచ్చింది కోయ్! సీతొచ్చిందిరోయ్!" అని అన్నారు, వాళ్ళని కొందరిని "ఏరా" అని పలకరించింది. వారిలో కొందరు 'ఏయ్ సీతా బాగున్నావా?' అని పలకరించారు. వాళ్ళని యీవిడ తిట్టింది. ఆ పిచ్చివాడిలా కనిపిస్తున్న మనిషిని చేయిపట్టుకుని నడిపించుకొచ్చి "మా బావండీ" చూడండి ఎలా వదిలేసారో - పదెకరాల ఆస్తి పొలం వుండగా వీధిలో వదిలేయటం ఏంధర్మమో దాన్ని కనుక్కుంటాను." అని ఉగ్రవైపోయింది ఆ గుంపులో మళ్ళీ నవ్వులు వినిపించాయి. బండి కదిలింది. బండెకట సుబ్బడు పిచ్చిపంతుల్ని బండెక్కించాడు. పిచ్చిపంతులు కొల్లాయిగుడ్డ చుట్టుకున్నాడు. మెళ్ళో జంధ్యంవుంది. గడ్డంమాసింది. తలమాసింది. కాలవలోంచి పైకొచ్చిన వాడు వచ్చినట్లున్నాడు, బండెంకటసుబ్బడు ఏవో చెప్పబోయి మళ్ళీ వూరుకున్నాడు. సీత జానకిరామారావు టర్కిష్ టవల్‌తో అతనికి తలతుడిచింది. ఎక్కడ్నుంచో పొట్లంతీసి "-యిందా యిది తినుబావా" అని కళ్ళనీరు గ్రుక్కుకుంటూ యిడ్లీలు పెట్టింది. అయితే ఇందాక చెడిపోయి-

బస్సులో క్లీనరు తింటున్న పొట్లాన్ని చూసి సీత తినకుండా వాడికి పారేసిందన అన్న అనుమానం పట్టి అనుమానమేనన్న మాట. ఛీఛీ! అనుమానం ఎంతచెడ్డది. అని తృప్తి పడ్డాడు. కాని బస్సు చెడిపోయినం దుకు అతను చాలా విచారించాడు. ఆ బస్సు చెడిపోయి యీ డబల్ బుల్లక్ కార్ట్ ఎక్కడంవల్లకదా యీ సీత యిన్ని కృష్ణ లీలలు తనకు చూపిస్తున్నది. ఈ నాన్నె మనిషికి నలభై యేళ్లు ఉచ్చు. ఇటువంటి జీవితం చిల్లుల కంబళి కావచ్చు. ఆ సీత ఏవి అఘాయిత్యాలు చేస్తుందో యీ మీదట తను నిమిత్తమాత్రుడు. ఈ పూట యీ బండిదిగాక అంతా సీత మొగుడో గ్భాడం టానుకాని జానకిరామారావు ఎం. ఏ. వచ్చాడనరుకదా! అను! దట్సాల్

ఈ వేళ రాత్రి-అవును రాత్రే వీలు చిక్కితే సీతకోక రైన్ లెక్చరివ్వాలి. ఐహోప్ మైగుడ్ గాల్ అని చెప్పాలి. డోంట్ బి దిస్ మచ్ నాస్టీ అని కూకలెయ్యాలి అను కున్నాడు పాపం జానకిరామారావు. ఆ సీత ఆడించినట్లల్లా ఆడకూడదు. సీతజడ ఎప్పుడూ తనచేతిలో పెట్టుకోవాలి అడవాని పవరంతా ముందు కళ్లల్లోనూ వెనక జడ లోనూ కదా వుండేది! బండెంకట సుబ్బడు "దిగండిబాబయ్యా" అన్నాక కాని జానకి రామారావుకి తెలివిరాలేదు. పిచ్చి పంతులు దిగి అరుగుమీద కూర్చున్నాడు. సీతలో పలికి తుర్రుమందికాబోలు. ఆ వూళ్లో ఆ యిల్లు ఎత్తరుగుల పెద్ద పెంకుటి భవంతి. కొంతమంది-ఆడపిల్లలు కొంత మంది మగాళ్ళూ అరుగులమీంచి తొంగి చూస్తున్నారు. రోడ్డుమీద పోయే జనం నిల బడి చిత్రం చూస్తున్నట్లు చూస్తున్నారు. సినిమాల్లో బఫూన్‌లాగున్నాడు కాబోలు తను. మహామహా సిటీల్లో చెల్లిన డ్రెస్సు పల్లెటూళ్లో ఎగ్జిబిట్‌లాగుంది కాబోలు. ఆక్ వర్డ్‌గా బండిదిగి అంతకు ముందుకెక్కడ్డుగా నిలబడిపోయాడు. గుమ్మంముందు ఒక సూర్యకాంతమ్మ "కాళ్లు కడుక్కో బాబూ" అని పెద్ద చెంబుతో నీళ్ళిచ్చింది. ఒక పద్దెనిమిదేడుల ఎల జవ్వని ఈ తుక్కు మనేలాచూస్తూ అరుగుమీద చాప పరిచింది. ఆ చాపపరుస్తున్నపుడుపొంగిన ఆమె గుండెలమీద మెళ్లోని మంగళ సూత్రాలు, నల్లపూసలూ, కంఫాలతావళం కదిలి గాజుల గలగలలతోపాటు మంగళగీతాలు పాడాయి. అట్టేసేపు అటుకేసి తేరిచూడడం మర్యాద కాదని తెలిసి నల్లకళ్ళద్దాలు శ్రీరామరక్ష గనుక జానకిరామారావు కాస్సేపు ఆ పల్లె టూరి జాంపండుకేసి కన్నార్పకుండా చూశాడు.

"కూర్చోండి బావగారూ" అన్న దా పిల్ల, అని మరో కంచుచెంబుతో ఒక లీటర్ కాఫీ తెచ్చింది. ఇంత స్నేహియి సీత ఏం చేస్తున్నదో జానకిరామారావుకి అంతుపట్టలేదు. బండెంకటసుబ్బడు రెండెడ్ల బండీలో దిలేసిన రుమాల్‌ను తెచ్చి యిచ్చాడు. అరుగుకి ఆయిపక్కన పిచ్చి పంతులూ-ఈపక్క తనూ - పెద్దావిడలా కనిపిస్తున్న పచ్చని పునిస్త్రీ ఏవేవో ప్రశ్నలు వేస్తోంది. ఊహూ, ఉహూ! అవును, కాదు. అని నవ్వుతూ తలపంకిస్తూ కాలక్షేపం చేస్తు న్నాడు. ఆమెకు నలభైఏళ్లుండచ్చు కాని దగ్గిరనుంచి చూస్తే మొహం ముదిరింది కాని ముడతలు పడలేదు. ఇందాక కొచ్చిన చాపపరిచిన సత్యవతి యీవిడ కూతురై వుంటుంది. ఇంతలో అరుగుమీద పిచ్చి పంతులు ఉన్నట్టుండి లేచి తలుపుచాటున నిలబడ్డ పంచదార చిలకలాటి సత్యవతిని యీడ్చి లెంపకాయ కొట్టాడు. జానకిరామా రావు లేచి తలుపుచాటుని సత్యవతిని మర్లో దెబ్బకొట్టకుండా ఆపిల్లకు అడ్డంవెళ్ళి ఆ లెంపకాయ తనుతిన్నాడు. ఈలోగా ఇద్దరు మొగాళ్ళు పెరిలోంచివచ్చి పిచ్చిపంతుల్ని బలవంతాన యీడ్చుకెళ్ళి చేతులు రెండూ కట్టేసి ఒకతాడుతో కొబ్బరిచెట్టుకు కట్టే శారు. సీత పరుగెత్తుకొచ్చింది. "లోపల్నుం చి "అయ్యో బావగార్ని కొట్టేశాడే నాన్న" అని ఆ పసుపుపిల్ల సీతతో చెప్పింది. ఈ గొడవను చూస్తున్న ఆయింటి మహాలక్ష్మి "నీకు తెలీదమ్మా! మీ బావయ్యకు పిచ్చి ముదిరిపోయింది. దాన్ని నన్నూ బ్రతక నియ్యాడు. చంపేస్తారని భయపడి కట్టేస్తు న్నాం. పత్రిం అరుగుమీదో గుళ్ళోనో వెళ్ళిపడుకుంటారు. నువ్వు తెలీకయింటికి తీసుకొచ్చావ్ తల్లీ!" అని ఆవిడ స్టోరీ బిహైండ్ స్టోరీ చెప్పింది. సీత స్టుపిడ్‌లా నిలబడిపోయింది.

"మరి బావయ్యకు వైద్యం చేయిం చలా?" అని అడిగింది.

"విశాఖపట్నం పిచ్చాసుపత్రిలో చేర్పిస్తే కొన్నాళ్ళయాక తగ్గింది తీసుకు పొమ్మన్నారు. తీసుకొచ్చాక మళ్ళీ తిరగ బెట్టింది. ఇక మావల్ల కాదని వదిలేసి ఊరుకున్నాం. తోటలో చెట్టుకింద అన్నం విస్తరాకులో పెట్టి పడేస్తే కాలవకు పోయి గట్టుమీద తింటాడు. లేదా ఎవరింటికెళ్ళినా రెండుమెతుకులు పెడతారు." అంది చాలా సాధారణంగా. సీత స్టుపిడ్‌లా నిలబడి పోయింది.

జానకిరామారావుకి సీతకి వాళ్ళపిన్ని, పిన్నిగారమ్మాయి, రాకరాక వచ్చారని చాలా మర్యాదచేశారు. వాళ్ళకు పాడివుంది సౌంతవ్యవసాయం. ఆవిడ వడ్డీవ్యాపారం చేస్తుంది. కూతురికి పెళ్ళిచేసిందిటకాని మొగుడు ఒక ఏడాది పిల్లను వుంచుకుని తరువాత పుట్టింటికి తోలేశాడు. మళ్ళీపెళ్ళి చేసు కున్నాడ్టకూడా! పిల్ల చక్కగా కుందన పు బొమ్మలా వుంది. పచ్చగా ఏపుగా గెల వేయని అరటిమొక్కలా వుంది. దీనికే ఏమిటీరాత అనిపించింది. తలుపుచాటు సత్యవతి పేరు నిజంగా సత్యవతే - సిని మాల్లో ఇంటర్వెల్‌కి ముందు హీరోయిన్లా చలాకీగా లేతపిల్లలావుంది. ఏ మొగాడైనా ఆపిల్ల నడిచినంత మేరా ప్రింట్లు తీయించి గుండెలమీద అతికించుకోవచ్చు. ఈ పిల్లను పెళ్ళాడినవాడు శుద్ధ చంద్రకాసుర్రిలయి ఉంటాడు. వాడెక్కడైనా కనపడితే వాడిని గుండెట్టి పేల్చేసెయ్యాలి అనిపించింది జరామరాకి. విద్యుల్లతా విగ్రహాన్ అన్నాడే పెదనగారు అలావుంటుందీ సత్యవతి-దీన్ని పెళ్ళాడి వదిలేసి ఆంధ్రదేశానికి అప్రతిష్ట తెచ్చాడు ఆ దౌర్భాగ్యుడు. స్నానంచేసి భోంచేసి ఓ కునుకుతీశాక జానకిరామారావు సీత పర్మిషన్ తీసుకుని అలా తిరిగొస్తా నంటూ ఊళ్లోకెళ్ళాడు. అడిగిన వారికీ అడగనివారికీ తను ఫలానా సీతహజ్ బెండ్ నని పరిచయం చేసుకోవాల్సి వచ్చింది. చాలామంది తన్నుచూసి జాలిపడ్డారు. ముక్కారు మూలిగారు. అయ్యో పాపం అన్నారు. అమాయకుడన్నారు. చాలామంచి వాళ్ళు మీరన్నారు. ఎవరూ మనసువిప్పి మాట్లాడలేదు. లోకంభోగట్టాలడిగి తెలుసు కున్నారు. జీతం తెలుసుకుని ఓహో అన్నారు. అమెరికా వెళ్తావా పైచదువుల

కని అడిగి చాలా సంతోషం అన్నారు. "పిల్లెక్కడుంటుందిరా బాబు" అన్నారు కొందరు వృద్ధులు. సీతనుకూడా అమెరికా తీసుకెళ్తానని జానకిరామారావు చెప్పాక "భలే బాగుందిరా నాన్నా" అని వారు నవ్వారు కాని ఎక్కడో ఏదో లోసుగుంది అదేమిటో తెలీటంలేదు అన్నసంశయం సాయంకాలమయేసరికి జానకిరామారావుని బాధించసాగింది. సీత స్టుపిడ్ గరల్. తెలిపినా చెప్పదు. తిరిగి తిరిగి కనుచీకటి పడేవేళకి తలుపు తట్టాడు జానకిరామారావు తలుపు తెరుచుకుంది. ఢిల్లీలో మొన్నపుట్టిన రోజుకు కొన్న ట్వింకిల్ నైలాన్ కట్టుకుంది. కిరసనాయిలు దీపంసగా వెలగటం లేదు. జానకిరామారావు చేయి పుచ్చుకుందామనుకుని అందక జడపుచ్చుకులాగాడు. "ఏమిటిది సీతా - నన్నేడిపించటం నీకు న్యాయమా" అన్నాడు. "అబ్బ" అని మూలిగి ఆ ట్వింకిల్ నైలాన్ 'నేను మీ సీతను కాను బావగారూ' అని జడవిడిపించుకుని దూరంగా జరిగి 'నేను సీతచీర కట్టుకున్నాను' అని తుర్రున పారిపోయింది లోపలికి.

"డామిట్! ఇలాటి స్టుపిడ్ పనులు చేయకండి." అని పైకనేసి మళ్ళీలోపల కొంచెం విచారించాడు. మరో ఐదు నిమిషాలు ఆ సావిట్లో నిలబడి ఆలోచిస్తూండగా సత్యవతి అక్కచీర విప్పేసి తనచీర కట్టుకొనొచ్చి 'మంచినీళ్ళు కావాలా బావగారూ' అని అడిగింది. అడిగి గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చియిచ్చింది.

"మీ అక్క ఏదీ?"

"ఇద్దరం కలిసేవెళ్ళాం. అది దాని ముఖ్యస్నేహితురాలి దగ్గర కాస్సేపు కూర్చొని వస్తానంది. నేను ముందొచ్చేశాను."

"అలా ఎప్పుడూ రాకు. ఇప్పుడు క్షణంలో నీకు గొప్ప ప్రమాదం తప్పిపోయింది."

జానకిరామారావు యీ ముక్కలు అంటూండగా సత్యవతి మొహం తెల్లగా పాలిపోయింది. ఆ అమ్మాయి కళ్ళలో నీళ్ళుతిరిగాయి.

"పొద్దున్న ఎందుకు మీ నాన్న నిన్ను కొట్టాడు?"

ఆ అమ్మాయి కొంచెం రోషంగా-

"ముమ్మల్నెందుకు కొట్టాడో నన్ను అందుకే కొట్టాడు."

"అంతేనంటావా?" అన్నాడు జానకిరామారావు" సత్యవతి కళ్ళు తుడుచుకుంటూ, లేని నవ్వు ఎరువు తెచ్చుకుని-

'బావగారూ మా అక్కనుకూడా అమెరికా తీసుకువెళ్తారా?'

'ఓ యస్- సూదిలో దారంలా మీ అక్క నావెంట ఉండాల్సిందే!'

"ఆ పేరులోనే ఓజానకివుంది. మళ్ళీ కూడా సీత ఎందుకు?"

"అయితే నువ్వొస్తావా?"

'ఏడుస్తున్నదానిని నవ్విస్తారు. నేనొస్తే మా అక్క చెప్పుతీస్తుంది.'

'ఎవరిమీద?'

'ఇంకెవరిమీద - మీ మీదే. తీసుకెళ్ళిన వాళ్ళకి చెప్పుదెబ్బలు.'

జానకిరామారావు నవ్వాడు. నవ్వి-

"అత్తగారు లేరే-"

"ఆ! అమ్మ అక్క ఊళ్ళో ఇళ్ళన్నీ చుట్టబెట్టుకుని రావద్దూ! రాక రాక వచ్చిందామె మా సీతక్క. బావగారు మా అక్కకోసం తపించిపోతున్నట్లున్నారే.'

'కొత్తవూరు కొత్తచోటుకదా, నాకు మీ అక్క కంపెనీ లేకుండా చేసిపోతుంది.'

'ఢిల్లీలో ఇరవైనాలుగు గంటలూ మా అక్క కొంగుపట్టుకు తిరిగేవారు కాబోలు శ్రీవారు.'

'అదేంలేదులే - పోనీ నువ్వున్నావుకదా మాట్లాడేదానివి. నాలుగు కబుర్లుచెప్పు ...'

'అయితే మా అక్కపొలం బేరంపెడుతున్నారా?' అని అకడికేసి పరీక్షగా చూసింది.

జానకిరామారావు కొంచెం తడబడ్డాడు.

"మీ అక్క ఉత్తరంలో రాసిందే-"

"అవును రాసింది. పొలం అమ్మితే మీరు మా అక్కను తీసుకుని అమెరికా వెళ్ళిపోతారు. మళ్ళీ మా అక్క మాకు కనిపిస్తుందా-కనిపించదు."

"అమ్మకపోయినా వెళ్ళగలను. నాకు స్కాలర్‌షిప్ వస్తుంది. వెళ్ళడానికి ప్యాసేజ్ డబ్బు నాకు బ్యాంక్‌లోవుంది. మీ అక్కను సత్తరకాయలా వెంటబెట్టుకుని వెళ్ళాలంటే డబ్బుకావాలి."

"మా అక్కను తీసుకువెళ్ళరా-"

"అదే ఆలోచిస్తున్నా"

"నిక్షేపంలాంటి పొలం అమ్మకండి."

"మీ అక్కను వదిలి వుండలేనే"

"ఏం మాటలు? నేనో ఉపాయం చెబుదునా?"

"చెప్పు-బాలవాక్యం బ్రహ్మవాక్యం అన్నారు."

"నేను బాలను కాను"

"పోనీ బ్రహ్మవు-చెప్పు"

"అమెరికా వెళ్ళడం మానేసి యిక్కడే వుండిపోండి మా అక్కతో-"

"ఇక్కడే అంటె యీ యింట్లోనే అనా-"

"మీ ఇష్టం. ఈ ఇల్లు పొలమూ తోటా అంతా మీదేగా-"

"మాదేవిటి? మీ అక్కది అను"

"మీకు మామీద దయలేదు. మీరీపొలం ఇల్లూ తోటా అమ్మకానికి పెడితే మేం ఏంకావాలనైనా ఆలోచించారుకాదు."

"ఇల్లు సంగతి తోటసంగతి మీ అక్క నాతో చెప్పలేదు. పొలమ్ అమ్ముతానంటోంది."

"మీరు పొలం అమ్మేస్తే మా పని ఏమవుతుంది. మా నాన్నకు పిచ్చి, మా అమ్మకు కాళ్ళూచేతులు విరగకొట్టి నట్లవుతుంది."

"అలాగా నాకు తెలీదు."

"బావగారూ ఢిల్లీ ఎలావుంటుంది? పాలకొల్లులా వుంటుందా, లేక అంతకంటే పెద్దదా?"

జానకిరామారావు నవ్వాడు. నవ్వి "మాతోపాటురాదూ నీకు ఢిల్లీ ఆగ్రా మధుర బృందావనం చూపిస్తాం."

"ఆ మాటమీద నిలబడండి. నాకు బృందావనం చూపిస్తారా? చూపిస్తానంటే వస్తా."

"అల్లాగే దానికేముంది,? మీ అక్క కూడా ఎంతో సంతోషిస్తుంది. మీ ఇద్దరూ వెనకనుంచిచూస్తే ఒక్కలానే వుంటారు. అసలు కవలపిల్లలేమో అనుకుంటారు తెలీనివారు."

"మేం ఒక్కలాగుంటేమాత్రం మా అదృష్టం ఒక్కలా లేదుకదా!"

"నువ్వు దిగులుపడకు సత్యవతి నీ

"అయితే నేను అందమైన దాన్నని తెలివైన దాన్ననీ వప్పుకుంటున్నారన్న మాట."

"మీ అక్క లక్ష్మీదేవైతే నువ్వు జగన్మోహినివి."

"నన్నుచూసే అంటున్నారా ఆ మాట.



మంచిరోజులొస్తాయి. పోనీ చదువుకో కూడదూ? చదువు మంచిదికదా

సత్యవతి పేలవంగానవ్వి 'నాకు చదువెందుకండీ, నాకు చదువెందుకు మాఅమ్మ నన్నెక్కడపెట్టి చదివిస్తుంది ? చదివి నేనేంచెయ్యాలి, ఉద్యోగాలు చెయ్యాలా! ఊళ్ళేలాలా?"

"అందం తెలివి వుంటె ఊళ్ళేవిటి లోకాలేలవచ్చు."

చూడకుండా అంటున్నారా"

"ఏది ఇలారా-" అని జానకి రామారావు సత్యవతి చేయిపట్టుకుని ఏకాంతరు క్రీనీడవాకా నడిపించుకునవచ్చి "ఈ బుగ్గలు, యీ బుల్లి కోపం యీ చక్కని కళ్ళు, యీ అంలాక్స్ యివన్నీ ఏ దేవుడిచ్చాడు నీకు? ఎవరికోసం యీ మందహాసం?" అని గట్టిగా దగ్గరకు తీసుకు ముద్దు లెట్టెసుకున్నాడు. సత్యవతి కొంచెం తల యిటూ అటూ తిప్పి చేతులడ్డంపెట్టి జానకి రామారావు ఉత్కంఠత రేపింది.

మోవెట్టికోటం చేతులడ్డం పెట్టిందేమో కాని తను కౌగలించుకుంటే పెద్ద అభ్యంతరం చెప్పలేదు. జానకిరామారావుకి పరస్త్రీ సుఖం ఎలావుంటుందో తెలీదు, సత్యవతి తనకు సులువైపోయింది యీ విషయంలో-

"ఇకచాలు" అని దూరంగా జరిగి "ఇక్కడే వుండిపోండి ఎక్కడికీ వెళ్ళకండి." అని అడిగింది గునుస్తూ

"నీకోసం వుండిపోనా-" అన్నాడు జానకిరామారావు.

సత్యవతి హాట్ కేక్‌లావుంది వూసు పోదనుకున్నాడు కాని పల్లెటూళ్ళొ కూడా పెద్దకేంపువేసుకునే అవకాశం చిక్కింది. తంతే బూర్లగంపలో పడ్డట్టుంది. మేక్ హే వైల్ ది సన్ షైన్స్ అన్నాడు. ఆ వూపులో సత్యవతిని చేయిపుచ్చుకుని పందిరమంచం వున్న పెద్ద గదిలోకి రమ్మన్నాడు ప్రాధేయ పూర్వకంగా. సత్యవతి నవ్వి ముక్కుమీద వేలేసుకుని 'ఇప్పుడుకాదు. ఇంకెప్పుడుకాదు' అని చాలాపక్కగా తల వూపించింది. అప్పుడు 'నో' అనికూడా లేడీస్ ఎంత గ్రేస్ ఫుల్‌గా చెప్పగలరు అనుకున్నాడు సత్యవతి మైకంలోవున్న జానకి రామారావు. మరో మారు దగ్గరకులాక్కుని బుగ్గకొరికి "మరి ఎప్పుడు నీ దయ" అని అడిగాడు.

"దయలేదు గియలేదు" అని విడిపించుకుని బుగ్గమీద ఎంగిలి చీర కొంగుతో తుడుచుకుంటూ నోరదోలా వంకరగాపెట్టి కళ్ళు తమాషాగా చంచలంగా ఆడించి "బావగారు గడుసువారు. మా అక్కని దాస్తే దాచేసన్నా యింకా ఎంత మంది గోపికల్ని ఏడిపిస్తామని మీ ఉద్దేశం?"

"మీ అక్కని నేను ఏడిపిస్తున్నానా? ఆమాట సీతచేత చెప్పించు."

"మన సంగతి, అదే మీ సంగతి తెలిస్తే అదే ఏడుస్తుంది."

"ఛండ్ ఫ్,ఫో! సీతతో మాటమాత్రం అనకు. ఆమె అసలే స్టుపిడ్ గ(ర)ల్"

"నేను చెప్పకపోయినా మనవాలకం చూసి యిట్టే కనిపెట్టేస్తుంది."

"ఏం వాలకం మామూలుగా లేమూ?"

జానకి రామారావు పడకకుర్చీలో కూర్చున్నాడు. సత్యవతి వచ్చి ఒళ్లోకూర్చుని మెళ్లో చేతులువేసి "ఇదిగో ఇలా వున్నాం, మామూలుగా వున్నట్లేనా?"

"అవను పెంకీ." అని కొంచెంసేపు కితకితలు పెట్టాడు. సత్యవతి కిలకిలానవ్వి గుండెలమీద వాలిపోయింది. వ్రాలిపోయి క్రీగంట చూస్తూ- "బావగారు అమెరికా వెళ్లొచ్చినట్లుందే" అని నవ్వింది.

"ఇది నేనుచూసిన అమెరికా" అని పొట్టమీద చర్మం మెలిపెట్టి కీ యిచ్చాడు.

"అమ్మ" అని ముందుకు వంగిపోయింది.

ఐ హేవ్ డిస్కవర్డ్ సత్యవతి. షియీజ్ మై అమెరికా అనుకున్నాడు ఆమె ముక్కుపట్టుకుని రాపుతూ-

"బావగారు నన్ను ముక్కుపట్టుకు ఆడిస్తున్నారు. అంది సత్యవతి అతన్ని ముక్కుపట్టుకు ఆడిస్తూ.

"కిలకిలా నవ్వులా. కురిసేనే వెన్నెలా" అన్నట్లుంది. వారికప్పుడా సావిట్లో, "నీకోసమె నే జీవించునదీ అని పాడాడు తప్పనిసరిగా జరామరావు.

"మీరలా వెళ్ళరండి కాస్సేపు. ఇద్దరం యింట్లో వుంటే బాగుండదు. వాళ్లొస్తారు. అమ్మో- క్కాను."అని చెవికొరికింది.

"ఆల్ రైట్ మైడియర్" అని చిన్న కిస్‌పారేసి "మళ్ళీ ఎప్పుడు" అని వ్రేలితో బుగ్గమీద గీటాడు,

"వీలు చిక్కినప్పుడు-"

వీలు చిక్కటం ఎప్పుడు?"

"అమెరికా వెళ్లారుకాబోలు-" అని మోకాళ్ళమీద వంగి చేతులాన్చి వెక్కిరించింది సత్యవతి.

"అమెరికా గోటు హెల్-అని తలుపు త్రోసుకు మెట్లుదిగి వీధిలోకొచ్చి పడ్డాడు జానకిరామారావు. అతను గాలిలో తేలిపోతూ మేఘాలమీంచి నడుస్తున్నాడు. వీధిచివరికెళ్ళి సిగరెట్ కాల్చుకుంటూ నిలబడ్డాడు.

బండెంకటసుబ్బుడు కనిపించి "దండాలు బాబయ్యా" అన్నాడు. జానకి రామారావు జేబులోంచిరూపాయితీసి "ఇంద వుంచుకో" అన్నాడు నడుస్తూ. సత్రవు దగ్గరకొచ్చాడు. అరుగుమీద పిచ్చిపంతులు పడుకున్నాడు. పడుకుని బిగ్గరగా శ్లోకాలు చదువుతున్నాడు "అంబాశాంభవి చంద్రమౌళి వబలావర్ణా ఉమా పార్వతీ" అంటూ గొంతు ఖంగున మ్రోగుతోంది. ఇతనికి పిచ్చి ఎందుకెక్కింది? ఎవరెక్కించారితనికి? ఏం జరిగి వుంటుంది? అరుగులమీద ఎందుకు అన్నం తినడం? వూరివాళ్ళు దయాధర్మాలమీద ఎందుకు వదిలేశారు? వాళ్ళంటే ఎందుకంత కసి? సత్యవతిని మొగుడెందుకు వదిలేశాడు? ఈనీవూరు యింతకుముందురాలేదు. సీత పెళ్ళి వేలువిడిచిన పినతండ్రి ఆధ్వర్యంలో జరిగింది. సీత కాకినాడలో చదువుకుంది. కాని పెరిగింది ఈ వూళ్ళోనే. సీతనంతా రాణీని చూసినట్టు చూస్తారు. ఎంచేతంటే ఆ ఇల్లూ తోటా! పొలమూ పుత్రా జ్ఞాతులను భావిస్తున్నారు కసుక. సీత మంచితనం వలన వాళ్ళంతా ఆవిడ ఆస్తి అనుభవిస్తున్నారు. ఇప్పుడు తను వచ్చి అసలుకి ఎసరు పెడితే కథంతా అడ్డం తిరుగుతుంది.

జానకి రామారావు కాలవ పావంచల మీద కూర్చున్నాడు. అతని తలంతా గిర్రున తిరిగిపోతోంది. ఆ పొలమూ ఆ తోటా ఆ ఇల్లూ అదంతా సీత స్టోరీ. ఈ ఊబిలో తను దిగకూడదు. ఆవిడ ఆస్తి ఆవిడ యిష్టం వచ్చినట్టు చేసుకుంటుంది. దానిజోలికి పోకూడదు. ఇంత హాయివేజని ఏర్పాటు చేసుకుని అది వసూలుచేసుకుంటేసరి. అమెరికావెళ్తే వెళ్తాడు. మానేస్తే మానేస్తాడు కాని ఇప్పుడిక్కడికొచ్చాక "టు బి ఆర్ నాట్ టుబి" అన్న డైలమా ఒకటివచ్చిపడింది. సత్యవతి గుండెలమీద డాన్సుచేస్తోంది. షి యీజ్ ఎ బ్రేవ్ యంగ్ గ[ర]ల్.నాల్రోజులుంటే పల్లెటూర్లో కొంచెం సరదాగా కాలక్షేపమవుతుందికాని దాన్నలా వదిలి వెళ్ళడానికి మనసు ఒప్పుకోవద్దూ? కూడా తీసికెళ్తే - ఎక్కడికి? ఎలాగ? ఆడదాన్ని కోరితగుల్చు

సౌమ్య

# దీపావళి

సందర్భంగా 'నవజ్యోతి' సమర్పించు

# నవలావళి

మీ అభిమాన రచయిత్రి (గంటి వెంకటరమణి) రచనలు

| | |
|---|---|
| మొగలిపొదలు | 5.00 |
| పరితప్తం | 5.00 |
| చివరిమజిలీ | 3.50 |
| అనురాగపు హద్దులు | 5.00 |
| అడకత్తెరలో మనిషి | 5.00 |

తురగా జానకీరాణి గారి రచన

| | |
|---|---|
| వేయిబోతల తలుపు | 4.00 |

వాసిరెడ్డి సీతాదేవి గారి రచన

| | |
|---|---|
| విముక్తి | 5.00 |
| రాగసుధ (జి. ప్రభాకర్ రచన) | 5.00 |
| ప్రాజ్ఞాఫలం (విభావసు రచన) | 6.00 |
| రాజసోదరి (చారిత్రాత్మక నవల) | 4.00 |

రచన: టి.జె.యం. అయ్యవారు ఎం.ఏ.

## నవజ్యోతి పబ్లికేషన్స్

కాళేశ్వరరావు రోడ్, విజయవాడ-2

ఫోను: 4005

*

కుంచె దాని జీవిత సమస్యంతా వ రహాడికి సమస్య అయిపోతుంది. సత్యవతినేం చేయాలో జానకిరామారావుకి ధపడ లేదు.

* * *

ఇంటికొచ్చాక తలుపు తీసిం, సత్య వతే-

"ఎవరివో నువ్వెవరివో - లిమేఘ మాలికవో, మెరిసిపడే చంచలవో" అని చిబుకం పుచ్చుకుని పాడాలనిపించి ది. సిని మాల్లోతప్ప ఫ్రీలవ్‌కి మన సొసైటీలో ఛాన్స్‌లేదుకదా!

"బావగారూ అక్క వమ్మంంది." అంది, మొహంమీద మొహంపెట్టి "పద" అంటూ ఎవ్వరూ చూడకుండా ముద్రమీదొకటి వేశాడు. తప్పు అని ముక్కు ందవేలు పెట్టుకుంది. సత్యవతి ఎదురుగుం వుంటే జానకి రామారావు వళం తప్పిపోతున్నాడు. పెద్దగదిలో పాత పందిరిమంచంమీద ఎలిజబెత్ టైలర్‌లా సోఫియాలొరెన్లాపడు కొనుంది స్టుపిడ్ సీత తలకు పట్టీ సుకుని. కాళ్ళదగ్గర సత్యవతి కూర్చుని పాదాలు రాస్తోంది. జానకిరామారావు చ ం వు గా గుండెలదగ్గర కూర్చుని.

"ఏవిటి సీతా పడకేశావ్? ఒక రోజుకే డౌనైపోతే ఎల్లాగ? తిరిగావా ఊరంతా-" అని ఆప్యాయంగా అడిగాడు.

"చాలా ఉత్సాహంగా ఉన్నారు ఏవిటి విశేషం?"

సీతకు చాలా దర్జాగా ఉంది. చెల్లెలు కాళ్ళుపడుతూంటేనూ, మొగుడు ఒళ్లో కూర్చుని మాట్లాడుతూంటేను.

"నీ కరెంట్ నాకొచ్చింది. లే-లే" అని చేయి పుచ్చుకలాగాడు.

"ఒళ్ళు వేడిగాలేదూ?"

"కాస్సేపు పేకాడదాం. వేడిదిగి వదిలి పోతుంది." అని వెన్నుమీద మిరాడు. సత్యవతి పేకపట్టుకొచ్చి కలిపి ముక్కలు వేసింది. ముగ్గురూ డబ్బేట్టి ఆడా. జానకి రామారావు చాలా హుషారుగా ఉన్నాడు. కాని ప్రతి ఆటా ఓడిపోతున్నాడు. ఆడుతూ మధ్యమధ్యన సీత మోకాలిమీద తట్టినట్లే సత్యవతి తొడమీదకూడా చరుస్తున్నాడు. సీత చూసిచూడ ట్టు వూరుకుం . సత్య వతిమాత్రం చేయి దగ్గరకు స్తే గెంటేస్తూ వచ్చింది. కాని ఇద్దరూ ఓడి పోయారు.

సీతేడబ్బంతా గెల్చుకుంది. మనీ ఈజ్‌నాట్ ఎవ్విరిథింగ్!

"మరి నీతో ఆడి ఓడిపోయాంగదా మాకేంటి బహుమతి?" సీత యిద్దరిబుజాల మీద చేతులువేసి యిద్దరికీ చెరోముద్దూ పెట్టింది.

"థాంక్యూ" అని సీతచేతిని కళ్ళకద్దుకున్నాడు జానకిరామా రావు. సత్యవతి తల పక్కకు తిప్పింది.

"బావగారికి సావిట్లో పక్కవేయవే సత్యవతీ. ఈనిద్దరం ఇక్కడ యీ పందిరి మంచంమీద పడుకుందాం." అంది సీత.

"సావిట్లోనా-" అన్నాడు గతుక్కు మని.

"సావిట్లోనే. మా అక్కా చెల్లెళ్ళంపడుకుని కబుర్లు చెప్పుకోవద్దూ-"

"సరే-" అని జావకారిపోయాడు.

"బిహేవ్ వెల్ మై గుడ్ బోయ్ -" అంది సీత.

"షబాష్" అన్నాడు సీతాపతి.

* * *

సావిట్లో మధ్యగా పాలసముద్రం మీద శేషతల్పం మాదిరిగా వేసిన పట్టెమంచం మీద విష్ణుమూర్తిలా పడుకోవలసినవాడు జానకిరామారావు, పరుపుల మంచంమీద పడుకునే నిజీగాఫీలవుతున్నాడు. భీష్ముడు అంపశయ్యమీద పడుకున్నట్లు పడుకున్నారంది సీత. వచ్చి చూసి "టా, టా," చెబుతూ మంచంకింద మరచెంబు పెట్టానంది. దాహంవేస్తే తాగమంది గొంతు ఎండిపోకుండా. దోమతెరల్ను దగ్గరగాలాగి కళ్ళు మూసుకు పడుకొండంది. పళ్ళు పిండుకున్నాడు జానపుడు. "బావగారూ, గుడ్ నైట్" అంది కోకిలగొంతుతో సత్యవతి. ఇద్దరాడాళ్లూ చెట్టాపట్టా లేసుకుని వయ్యారంగా ఊరుకుంటూ వెళ్ళారు. డౌన్ విత్ ది లేడీస్ అని కసిగా తిట్టుకున్నాడు. పెద్దవిడ. లేడీ ఆఫ్ ది హౌస్ వంటింట్లో తలుపు దగ్గర మంచంవేసుకుని పడుకుంటుందట. ప్రపంచ ట్రిక్సు ఇమ్మెమోరియల్ ఆపిడకని అలవాట్ల!

* * *

రెండు ఆడత్రాచులాగా పెనవేసుకుని పడున్నారు సీతా సత్యవతి, సీత సత్యవతి బుజాలమీంచి చేయిపోనిచ్చి తనలో పొదుపుకుంటూ సత్యవతిని ముద్దులాడింది. కాస్సేపు కితకితలు పెట్టి నవ్వించి మరీ అడిగింది- "ఏవే బావగార్ని ఎలాగపట్టీలు కొట్టించేవే" అని. ఓయమ్మో నీపురుషుడు మహాపత్నీ వ్రతుడనుకున్నా." అంది సత్య.

"కాడా?" అంది సీత.

"తాదే ఓయమ్మో! గేలంకొరికిన చేపే- గిలగిలా కొట్టుకుంటున్నాడు." అని పాపం అంటూ సాగదీసి అక్కబుగ్గ కొరికింది.

"అంతలా కొరక్కే-బుగ్గలుకందేను" అని సీత చెంపలు తుడుచుకుని సత్యవతిని వెనక్కుతోసి మీద ఆనుకుని మోచేత్తో పొడుస్తూ 'బావగారినేం చేశావే' అని రెట్టించి అడిగింది.

'క్రిందపెట్టెమీదపెట్టి మాటల్లో పడగొట్టేశానోవిడా, అని 'బావగారు నీ ట్వింకిల్ నైలాన్ కట్టుకున్నందుకు నువ్వుచుకుని నా చేయి అందిపుచ్చుకొనబోయి అందక జడ పట్టుకుగుంజారు. నేను సత్యను సీతను కాననగానే కోప్పడ్డారు. చీర మార్చేసొచ్చి మంచినీళ్ళిచ్చాను.'

'మంచినీళ్ళు తాగించావన్న మాట.' అంది సీత గోముగా చెల్లెలి ముంగురులు నిమురూ,

"అన్నమాటో వున్నమాటో - నిక్షేపం లాంటి మనిషిని దైనమాలో పెట్టేశాను. అమెరికా మాటెత్తకుండా చేశాను. పొలం అమ్మకం గురించి అంతా నీకఇష్టం అనిపించేశాను. ఆపాతపాట మరికపాడు.

అంతలా మనిషిని పిచ్చెత్తించే కూడదే మోనే-'

సీత హాయిగా నవ్వి సత్యవతి మీదపడి సంతోషం పట్టలేక ఒళ్ళంతా గిల్లిపోగు లెట్టింది. సత్యమిదను ఆనుకుని పడున్న సీతమెడచుట్టూ చేతులువేసి బావగారున్న వాళ్లో కూర్చోపెట్టుకుని 'ఇదుగో నేను చూసిన అమెరికా, అని యిలాముద్దులెట్టేసుకున్నారేనన్ను, అని సీతకు శాంపిల్సు చూపించింది.

'మా అక్కను దాన్తోబాటే నన్నుఇంకా ఎంతమంది గోపికలను ఏడిపిద్దామని మీ ఉద్దేశం అని అడిగానే. మీ అక్కను నేను ఏడిపిస్తున్నానా, ఆ మాట దానిచేత చెప్పిం

చు అని అన్నారేబావ. మీ అక్క లక్ష్మిదే వైతే నువ్వు జగన్మోహినివి అన్నారే - మీ రిద్దరూ కవలపిల్లలా - మేమిద్దర ఒక్కలాగుంటేమటుకు మా అదృష్టాలు ఒక్కలా లేవుకదా అన్నాన్నేను." అం సత్యవతి.

సీతదానినోపచేత్తో మూస్తూపక్క మీంచి లేచి, అల్లనల్లన నడిచి తలుపు తెరిచి బయటకు నడుస్తుంది.

సావిట్లో జానకిరామారావు ... కుల మంచంమీద పడుకున్న యోగపురుషుడిలా వున్నాడు,

సీత దోమతెర ఒత్తిగించిచేత్తో తట్టింది,

"నువ్వా" అన్నాడు.

నవ్వింది.

అభయమిచ్చిందికదా అని అం చేతి ఆసరా వదలేచాడు!

"పదండి" అంటూ, గది ... ందాకా తీసుకు... చేసి "... దయ" అని ... తప్పుకుంది.

జానకిరామారావు సీతను ... ువిపట్టుకుని త ... ఆ ... నువ్వు దేవతవు" అని శిరస్సు ముద్దాడాడు. ఆమె కా ... అని తలవూయించింది. కొంచెం బలంగా జానకిరామారావుని గదిలోకి తోసి గొళ్ళెంపెట్టేసి గుండెలమీద చేతులు వేసుకుని ఒక్కక్షణం నిలబడి పోయింది. అప్పుడు సీతకి ఎందుకో కాళ్ళు దడదడలాడాయి. చీకట్లో తడుముకుంటూ వెళ్ళి వొంటి ఇంట్లో ఒంటరి రాక్షసిలా పడుకున్న ... పక్కలో వ్రాలిపోయింది వెక్కుతూ. అప్పుడా మంచంలోంచి ఒక బొగ్గుల ... పటిలా మండిపోతున్న ఆడది లేచి కూర్చుంది.

"నువ్వా సీతా" అని పొదివిపట్టుకుని "మళ్ళీ ఎందుకొచ్చావే యీ నరకంలోకి" అని కళ్ళు ... డిచి, నేను పాపిష్టిదాన్నే. నా బ్రతుకు ని ... ులమంటే-యీ నిప్పులమంటలోంచి ... మకుంటూ వెళ్ళిపోయిననువ్వు మళ్ళీ ఎం ... కొచ్చావే.' అని ఏడిచింది.

"ఏడవ ... పిన్నీ! నాకంతా తెలుసు. సత్తి నాతో ... వుంటుంది. నాకది ప్రాణంలో ప్రాణం. వ ... వారికి కూడా ఇష్టమే - మేవిద్దరం నీకు రెండు కన్నులం అనుకో - నీ రెండుకళ్ళూ యికనావి, వాళ్ళిద్దరూ ఇప్పుడు అమెరికాలో ఉన్నారు. స్వర్గద్వారపుమెట్లు పరచొచ్చాను. నీకేం భయంలేదుపిన్నీ. ఈ యింట్లో నువ్వు ఉండు. తోట బుజ్జికివదిలేయ్. పొలంమీద హాయివేజు నీకుకావలసింది అట్టిపెట్టుకుని మిగతాదే నాకుపంపించు. నువ్వున్ననాళ్ళు నీకిందే ఉంటాయి అన్నీ. నువ్వేంబెంగెట్టుకోకు. ఏనూతిలోనో కాలవలోనోపడి చచ్చిపోవలసిన దానికి ప్రాణం పోశావు. పెళ్ళిచేశావు. బ్రతుకు నిలపెట్టావు. నీపట్ల నాకా మాత్రం కృతజ్ఞతలేదనుకున్నావా? నాచర్మంవొలిచిచెప్పులు కుట్టించినా నీ ఋణం తీర్చుకోలేనుపిన్నీ. నా ఆస్తిమీద నీకు కోరికేవుంటే ఏనాడో నన్ను నీ దారికడ్డం లేకుండా చేసుకునేదానివి. నువ్వలా చేయలేదు. నీదితల్లిప్రేగు. కన్న తల్లినినేనెరగను. నీ చేతిచలవవలన బ్రతికి బట్టకట్టాను. నామొగుడు దేవుడే - దేవుడ్ని సుఖంపెట్టడంకోసం నేను బ్రతుకుతున్నాను. నాకు బ్రతుకంటే ఒక పక్క రోతపుట్టుకొస్తోంది, కాని ఆశచావటంలేదు. నా ప్రేగు బుజ్జిగాడ్ని చూడాలని తాపత్రయ


తెలుగు పాఠకలోకానికి ఉత్తమ సాహిత్యం

కే.శే. శారద తెలుగు జాతికి బహూకరించిన ఉత్తమ రచనలు...
మంచీ-చెడూ 4·00
అపస్వరాలు 6·00
పై రెండు నవలలూ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సీరియల్‌గా పరిచయమై పాఠకులలో గొప్ప సంచలనం కలిగించిన నవలలు!
విహారకులుడు... నవల 5·00
రచన: విశ్వనాథ సత్యనారాయణ
ధర్మగ్లాని ... నవల 6·00
రచన: టి.బి.యం. అయ్యావారు
సవిత ... నవల 8·00
శరత్‌బాబు మూల రచనకి 'అహల్యా రామకృష్ణ' సరియైన సంపూర్ణ అనువాదం (520 పేజీలు)

పద్మిని ... ల ప్రభావతి రచనలు
ఉదయ రశ్మి ... నవల... 5·00
కలభాషి ) " 4·50
అనాథ కథలు 4·00
స్త్రీ " 4·00
భగవాన్ క్షమియో కోరను! " 4·00
ఆకుండి హిరణ్యమూర్తి రచనలు
విశ్వాకాశం ... నవలిక... 3·25
చరిత్ర హీతుడు... కథలు... 4·00
అతకని అంతర్యాలు... కథలు 4·00
రచన: ము... పంసెట్టి హనుమంతరావు

శ్రీపాద గోపాలం రచనలు
సాహిత్య సౌరభము ... 3·00
వ్యాస పారిజాతము ... 3·00
వివిధ పత్రికలలో పరిచయమైన సాహిత్య వ్యాస సంపుటములు.
యం.వి.ఆర్. కృష్ణశర్మ రచనలు
పంచామృతము సాహిత్య వ్యాసాలు 2·50
కుమార విజయము పద్యకావ్యం 2·50
నటశ్రీ నాటకం - 2·00
రచన కొడాలి గోపాలరావు
తొమ్మిది ఏక పాత్రలు 2·50
రంగకవి

బృందావన పబ్లిషింగ్ హౌస్ మారిస్‌పేట •తెనాలి•
CHANDRA

★ రు. 10/- లకు మించిన ఆర్డర్లకు పోస్టేజి ఉచితం. ★ రు. 55/- లు M.O. పంపిన పూర్తిసెట్టు పంపగలము

పడుతోంది నా గుండెలు బుజ్జిని అదుము కోవాలని గిలగిలా కొట్టుకొంటున్నాయి. 'పద-నాకొక్కమాటు చూపించు, కళ్ళతో ఒక్కసారి చూస్తాను, అంతే- నింకేమీ కోరను పిన్నీ!" అని వలవల యేడ్చేసింది.

సీత పిన్నికళ్ళు తడిసిన గుల్లాగున్నాయి. ఆ డలేచింది. అవి తోపాటే సీతాలేచి బయటకొచ్చింది. బ ట అడ దాని బ్రతుకులోని చీకట్లలా ల మంతా వల్లగా తాచుపాసు కున్నట్లు భయంకరంగా ఉంది. పెరట్లోంచి దొడ్డికిలు తీసుకుని తోటలోకి నడిచారు. తోటలో చురాళ్ళు కప్పలు రొదచేస్తున్నాయి. ఎక్కడో కుక్కలు దెబ్బలాడుకుంటూ అరుస్తున్నాయి. అద్దాపలంట నడిచి మెలికలు తిరిగినబాట గుండా వచ్చి వచ్చి ఊరి మునసబు నాయుడు తోటలో బండెంకటసుబ్బడి పాకదగ్గర కొచ్చారు. బండి విప్పేసుంది. ఎ ప నెమ్మదిగా నెమరు వేస్తున్నాయి. కొబ్బ చెట్లమీద పెద్దపక్షులు బరువుగా ఇటూ అటూ విలినప్పు డల్లా మట్టలు కిరకిరమంటున్నాయి. బండెంకటసుబ్బడు పాకలో దీపం ఒత్తి ఏసుకుంటోంది. ఈలాకుల చాపమీద సుబ్బడు నిద్ర పోతున్నాడు. తడిక తోసుకుని వెళ్ళి సీత పిన్ని "సుబ్బా - సుబ్బా-" అని తట్టి లేపింది.

"అమ్మగోరా వరలక్ష్మమ్మగో-" అని వాడు తడుముకుంటూలేచి తెల్లబోయాడు.

"సీకొచ్చిందిరా-మునసబు నాయుడు గారిని లేపు-" అంది వరలక్ష్మమ్మ పాపాల పైరపిలా గుండె చిక్కబట్టుకుంటూ.


"అమ్మబాబో-" అని బండెంకట సుబ్బడు మునసబుగారి పెరట్లోకి గేటు కొక్కెం తీసుకుని జొరబడ్డాడు.

సీత బండి నానుకుని నిలబడింది చీకట్లో.

వరలక్ష్మమ్మ బండిచక్రం దగ్గర కూలబడి పోయింది సన్నగా ఏడుస్తూ.

'అమ్మా సీతమ్మతల్లీ" అంటు వచ్చారు నాయుడుగారు.

సీత నాయుడిగారిదగ్గరకువెళ్ళి అలవంచుకుని నిలబడింది.




ఆయన నెత్తిమీద నిమురుతూ "పదమ్మా" అని పెరట్లోంచి మునసబుగారి లోగిలిపెరక్క నడిపించుకెళ్ళారు. వరలక్ష్మమ్మకూడా లోపలి కడుగుపెట్టింది. మునసబుగారు గదిలోకి తీసుకెళ్ళి పక్కమీద కూర్చుని ఆడవాళ్ళ నిద్దరినీ బెంచీమీద కూర్చోపెట్టారు. చుట్టవెలిగించుకుని "అమ్మా! మనసు గట్టిచేసుకోవాలమ్మా? నువ్విలా భయటపడకూడదు తల్లీ! జాగ్రత్త ఎంత దుఃఖమైనా కడుపులోనే కడుపులోనే హరించిపోవాలి. బుజ్జికేంలోటులేదు. దొర బాబులా పెరుగుతున్నాడు. నువ్వే చూస్తావుగా-గాబరాపడకమ్మా. సర్దుకో -కొంచెం సేపు కూర్చుని. స్థిమితపడు." అని బుజ్జగించాడు.

"నాకేం ఫరవాలేదు. నేను రాయిలాగ ఉండగలను బాబయ్యగారూ" అందిసీత.

నాయుడుగారు దీపంపుచ్చుకుని చేత్తో "పదండమ్మా" అని బయల్దేరారు.

తలంట ముసుగు కప్పుకునిపవిటమీదకు లాక్కుని తడబడుతున్న కాళ్ళతో సీత నాయుడుగారిని అనుసరించింది. మండువాలోకొచ్చి బస్తాలు భోషాణాలు పెట్టెలు కావిళ్ళు గాబులు గుండిగలు దాటి చివర కొట్లో కొచ్చారు. ఆ కొట్లోంచి వీధి అరుగులమీదికి తలుపువుంది. ఆగదిలో దీపం వెల్తురులో మంచంమీద నాయుడిగారి మేనల్లుడు వెంకట్రావు పడుకున్నాడు.

"వెంకట్రావ్! వెంకట్రావ్! సీతొచ్చిందిరా" అని పిలిచారు నాయుడుగారు. వెంకట్రావ్ సీతొచ్చింది అనే మాట వినగానే మంత్రబద్ధుడిలాలేచి కూర్చున్నాడు.

"సీతావచ్చావా! కూర్చో-" అన్నాడు కాని ఆమె చీకట్లో అలానే నిలబడింది.

"ఇడుగో మనబుజ్జీ-" అని నాయుడిగారి చేతిలోని లాంతరును పక్కలో పడుకున్న నాలుగేళ్ళ పసివాడిమొహం కనిపించేలా చూపెట్టాడు. సీత ఏడుస్తూ మొహం కప్పుకుంది.

"ఏడవకు సీతా - ఏడవటం దేనికి? ఏడిస్తే ఏంలాభం? నువ్వయితేనేం? నేనైతేనేం? నా దగ్గరున్నాడుకదా - అంతే! సంతోషించు-ఏడవకు!"

సీత మంచం పట్టెమీద కూర్చుని దుప్పటితొలగించి ఒకమారు చేత్తో వెక్కి-వెక్కి ఏడుస్తూ పిల్లవాడి వొళ్ళంతా నిమిరింది, నిద్రపోతున్న పిల్లవాడిని బుజంమీదేసుకుని గోడవారగా నిలబడి "నాన్నా!

బుజ్జీ! లేవవూ-నాకేసిచూడవూ నాతో మాట్లాడవూ? నన్ను అమ్మా అని ఒక్క-సారి ఒక్క-సారి పిలవ్వూ?" అని ఏడుస్తూ అడిగింది. వాడు నిద్రలోనే సీతమెడను గట్టిగా పెనవేసుకున్నాడు. ఆహా! పుత్ర గాత్ర పరిష్వంగసుఖము. సీతచేతుల్లోనుంచి పిల్లవాడిని తీసుకుందుకు ఎవరికీ ధైర్యం చాలిందికాదు. వెంకట్రావ్ లేచొచ్చి "సీతా, నాకేకదా అప్పగించింది. నాకే యివ్వు. నేను పువ్వుల్లోపెట్టి పెంచుకుంటానుకదా!" పిల్లాడిని తీసుకున్నాడు. పిల్లడికి ముద్దుపెట్టి "బాబయ్యగారూ! తోటా యిల్లూ పిల్లడికేవుంటాయి. ఇంతకంటె ఏమివ్వగలను. పాపిష్టిదాన్ని." వరలక్షమ్మ సీతను దగ్గిరికి లాక్కుని "పదమ్మా" అంది. నాయుడుగారు వీధరుగుమీదకి తలుపు ఓరవాకిలిగా తెరుస్తూ "సుబ్బడు బండిలో కని పెట్టుకునున్నాడు. జాగ్రత్తమ్మా" అని కూడా వచ్చారు. సీత వెనక్కు తిరిగి బుజ్జిగాడి మొహం కనిపిస్తుందేమో అని విఫల యత్నంచేసింది. బుజ్జిగాడు వెంకట్రావు పక్కలో ఎక్కగా ముడుచుకుని పువ్వులా పడుకున్నాడు. వెంకట్రావ్ మళ్ళీ ముసుగు బిగిస్తూ "నువ్ బెంగెట్టుకోకు, సీతా" అని గొణిగాడు.

వరలక్షమ్మ సీతను నడిపించుకొచ్చి పెరటితలుపుదాటి వంటఇంటి [illegible] మంచంలో కూలబడిపోయింది. సీతశోకం ముద్దకట్టినట్టు పిన్నిపక్కలో వాలిపోయి బెక్కుతూ వుండిపోయింది. వరలక్షమ్మ సీతవెన్ను నిమురుతూ- "మర్చిపో తల్లీ! అంతా మర్చిపో. కడుపుచించుకుంటే అంతా సముద్రమే! తెలివితక్కువ సంసారాలు మనవి. సత్తెమ్మని నువ్వు నీ కడుపులో పెట్టుకుని నీ నోట్లో ముద్దని తుంచి దాని నోట్లో పెడుతున్నావు. నీ మనస్సు దొడ్డది. నీ ప్రేమ గొప్పది. కాని నీకీవిరాగం యీ వయస్సులో తగదు. సత్తికోసం నువ్వు నీ మనసుని చంపుకుని కండల్ని కోసి యివ్వటం చాలా పెద్దపని-కాని నా కెవరిగురించి మాటాడేందుకు హక్కు లేదు. సత్తి నాయుడుగారి కూతురని వూరందరికీ తెలుసు. దాన్నో నన్నో ఆ బాబయ్య చంపుతానని భయపడనిరోజులేదు. పిచ్చిపంతులి పెళ్ళాం కూతురూ అనే అంటారు కాని అటుతిరిగి వరలక్షమ్మకి నాయుడికి పుట్టింది సత్తెమ్మ అని దానిబతుకు నష్టేటిపాలుచేసింది ఎవడు?

సత్తెం నా కడుపునే పుట్టింది. నీతోనే పెరిగింది. నీకు నాయుడి మేనల్లుడితో స్నేహమయి మీ రిద్దరూ రాజమండ్రిపోతే అక్కడనుంచి నిన్ను కాకినాడ చదువుకి పెట్టి బుజ్జిగాడు పుట్టాక వాణ్ని నాయుడిగారికప్పగించి అదంతా మసిపూసి మారేడుకాయచేసి, నీకు పెళ్ళిచేసి నిన్నోయింటి దాన్నిచేసి నీ కాపరం నువ్వు లక్షణంగా చేసుకుంటూంటే- నా కెంతో గర్వంగా నిండుగా వుండేది. బురదలోంచి ఒక పద్మం లేచి సూర్యుడ్ని చూస్తోందని- నిన్ను మళ్ళీ చూశాననే ఆనందంతోపాటు, నువ్వెందుకొచ్చావిక్కడికి మళ్ళీ అని నాకు కోపమొచ్చిన మాటనిజం! పాపంలోంచి ఎవరు బయటపడినా సంతోషంగానే వుంటుంది. సత్యవతి నా దగ్గిరుంటె యీ వూళ్ళో దాన్ని చెడగొట్టేస్తారు. దాని బ్రతుకు పక్కలు చింపిన విస్తరవుతుంది. తీసుకుని నువ్వే ఏంచేసుకుంటావో.... చేసుకో!" అని యేడ్చింది వరలక్షమ్మ. తల్లిని కూతురూ కుతుర్ని తల్లీ ఓదారుస్తూనే వున్నారు. ఆడదాని దుఃఖం అది ఎంతకూ ఆరనిమంట; రగుల్తూ సెగలుకక్కే ఆ చిచ్చులో వెనకటితరం మనిషి వరలక్షమ్మా ఉడుస్తున్నతరం వ్యక్తి సీత ఒకర్నొకరు పెనవెసుకుని నిద్రపోయారు. దుఃఖితులకు నిద్రే దయదల్చకపోతే వారు గుండెలు బ్రద్దలయేలా యేడ్చియేడ్చిచావక మరింకేంచేస్తారు? వాళ్ళు పాపాలేచేశారు. వాళ్ళు ఆదర్శ నీతిమంతులుకారు. లోకం ఆమోదించనక్కర్లేని బ్రతుకులు వారివి. వాళ్ళా బ్రతుకుతున్నారు. వారిని బ్రతకనివ్వండి. అవి రెక్కలు దెబ్బతిన్నపిట్టలు- రెక్కలు మళ్ళీవస్తాయి. వచ్చినపుడు అవి ఎగుర్తాయి. ప్రపంచం ఎంతవేగంగా పరిగెడుతోంది? జీవితం ఎంత జటిలమై కూర్చుంది? ఈనాడు అటకమీద నీతుల్ని దింపి నెత్తినెట్టుకుని వూరేగుతున్నామనే వారు చెప్పే వక్రభాష్యాలు, పాపపుణ్యాలు కర్మలూ, కుటిలసిద్ధాంతాలు మారుతున్న ప్రపంచానికి అట్టేపనికిరావు. లాభంలేదు.. బ్రతుకు చిత్రమైన నాటకం- నాటకం నడవనియ్యండి. ఎవరూ తెరదింపవద్దు జీవితం అదే సర్దుకుపోతుంది. ప్రవాహంలో కొట్టుకొచ్చే తుక్కూ దూగర అడుక్కే చేరుకుంటాయి. లేదా ప్రవాహం ఒడ్డుకుకొట్టుకొస్తుంది, మళ్ళీ దాని గమనం దానిదే- మిడిల్ క్లాస్ మోరల్స్ అవి చెల్లనినోట్లు! వాట్ని విసిరేయండి. పాతనీతుల మసి మొహాలకంటకుండా కడుక్కోండి.

• • •

ఇది జరిగి చాలాకాలమయింది.

సీతకు జబ్బుచేసింది. జుట్టంతా వూడిపోయింది.

పేముకుర్చీలో కూర్చుని సత్యవతికి పుట్టబోయే పాపకోసం మేజోళ్ళు అల్లుతున్నది.

సీత ప్రోద్బలంమీదే పొలం అమ్మేశారు. తోటకూడా అమ్మేశారు. ఇల్లు నాయుడుగారు కొన్నారు.

జానకిరామారావు సత్యవతిని తీసుకుని అమెరికా హయ్యర్ స్టడీస్‌కి వెళ్ళాడు, సత్యవతి కడుపుతో వున్నట్లు అమెరికా నుంచి వుత్తరంవచ్చింది ఆ ఉత్తరం ఒళ్లో పెట్టుకుని చదివిందేచదివి, చదివిందెచదివి మళ్ళీమళ్ళీ చూసుకుంటూ నవ్వుకుంటూ కూర్చుంది.

సీతపిన్ని వరలక్షమ్మగారు కాశీ చేరుకుంది.

పిచ్చిపంతులు శవం పుచ్చిపోయి గుర్తు పట్టడానికి వీల్లేకుండా కాలవలోకొట్టుకుని లాకులకడ్డంపడింది.

బండెంకట సుబ్బడు సారకొట్టులో వాటా తీసుకున్నాడు.

ఇవన్నీ జరిగింది బుజ్జిగాడికి మశూచికంవచ్చి పోయాడని తెలిశాక—

తెలిశాకే సీతకుజబ్బుచేసింది. జుట్టంతా వూడిపోయింది- పేముకుర్చీలో కూర్చుని సత్యవతికి పుట్టబోయేపాపకోసం మేజోళ్లు అల్లుతున్నది.

సీతజడ ఇప్పుడు సీతమెడ తిరగదు. సీతజడ సీత చేతికందకుండాపోయింది.

□□□